



# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు రాజధాని వార్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి, సంపుట(Vol) : 8 సంచిక (Issue): 51, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల : రూ. 2.00 (Andhra Pradesh CAPITAL's First Telugu సోమవారం(Mon) 08- ఆదివారం(Sun)14, జనవరి(Jan)-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015


## పాడి పంటలతో రైతుల పండుగ - సంక్రాంతి

**రాజధాని వార్తలు, అమరావతి:** భూమిపై సమస్త జీవరాశులు సూర్యుని ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నాయి. సూర్య గమనాన్ని అనుసరించే ప్రకృతి మనకు ఆహారాన్ని.. ఫలాలను అందిస్తోంది. వ్యవసాయం కూడా ప్రకృతిలో భాగమే.. సమయానుకూలంగా వ్యవసాయ పనులు ప్రారంభించి.. మనందరికి భోజనం పెట్టే రైతు ఇంటికి ధాన్యం సమకూరే





సమయం కాబట్టి ఇది రైతుల పండుగ. వ్యవసాయంలో రైతుకు తోడుండే పశువుల పండుగ కూడ..

### సూర్య పరిభ్రమణమే సంక్రాంతి

వాస్తవానికి సూర్యుడు ప్రతి నెలా రాశులు మారుతుండాడు. రాశి మారిన ప్రతి సారి సంక్రమణం అనే అంటారు. కాని ధనుస్సురాశి నుంచి మకర రాశికి సూర్యుడు మారినప్పుడు మాత్రం సంక్రాంతిని జరుపుకుంటాం. దక్షిణదిక్కుగా ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకుని పుష్యమాసంలో ఉత్తరదిక్కుగా సంచరిస్తాడు. అందుకే దీన్ని ఉత్తరాయణ పుణ్యకాలం అని పిలుస్తారు. సూర్యుడి గమనం మారడం వల్ల అప్పటి వరకూ ఉన్న వాతావరణంలో పూర్తిగా మార్పులు చోటుచేసుకుంటాయి. సంక్రాంతిని సౌరమానం ప్రకారం చేసుకుంటాం కాబట్టి పండుగ రోజుల్లో మార్పులుండవు.

### రంగవల్లుల హరివిల్లు

సంక్రాంతి అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది పెద్దపెద్ద ముగ్గులు .. ధనుర్మాసంలో చలి ఎక్కువగా ఉన్నప్పటికీ తెల్లవారు జామునే యువతులంతా పేడతో కళ్లాపి చల్లి 30 రోజులపాటు రంగులతో ముగ్గులను తీర్చి దిద్దుతారు. వాటిలో గోమయంతో చేసిన గొబ్బెమ్మలు పెట్టి వాటిలో గుమ్మడి, లేదా బంతి, ఉమ్మెత్త పూలను గుచ్చుతారు. తర్వాతి రోజు వాటిని పిడకలు గా చేస్తారు. భోగి రోజు విరిగిన చెక్క సామానులతోపాటు ఈ పిడకలను కూడా వేసి భోగి మంటలు వేస్తారు. ఆ

మంటల్లో పొలం నుంచి వచ్చిన కొత్త బియ్యం.. బెల్లం.. పాలతో పాయసం చేస్తారు. అదే భోగి స్పెషల్ ... ఆరోజు అత్తెసరు అన్నాన్ని పచ్చిపులుసుతో తింటారు. ఎందుకంటే చలిలో తిరగడం వల్ల కలిగే కఫాన్ని పచ్చిమిర్చితో చేసిన పచ్చిపులుసు నివారిస్తుంది.

దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేసి, తలస్నానాలు చేసి కొత్తబట్టలు ధరిస్తారు. తర్వాతి రోజు అసలు పండుగ రోజు ఆరోజున కలగూర వంట చేస్తారు. అంటే మిక్సిడ్ వెజిటబుల్ కర్రీ అన్నమాట... దీనిలో గుమ్మడి ముక్క తప్పనిసరి...

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో సంక్రాంతిని జరుపుకుంటారు. ఉత్తర భారతంలో నివసించే హిందువులు, సిక్కులు సంక్రాంతి పండగను మాఘీ అని పిలుస్తారు. గోవా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మకరసంక్రాంతిగా పిలుస్తారు. మధ్యభారత దేశంలో సుకరాత్ అని అస్సాంలో మఘ్ బిహు అని తమిళనాడులో పొంగల్ అని పిలుస్తారు. విదేశాల్లోని భారతీయులు కూడా ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.

### కనుమ రోజు మటన్ చికెన్ పులావ్

ఘుమఘుమలు ఇల్లంతా సందడి చేస్తాయి. సంవత్సర కాలంలో ఎప్పుడూ కనిపించని హరి దాసులు ఈ ధనుర్మాసం లోనే కనిపిస్తారు. తెల్లవారు జాము నుంచి వారు ఇంటింటికి

తిరుగుతారు. హరిదాసులు రాగి లేదా ఇత్తడి పాత్రను గుమ్మడికాయలాగా తీర్చిద్ది దానిని తలపై ఉంచుకుంటారు. ఒక చేతిలో చిడతలు, మరో చేతిలో తంబురా, కాళ్లకు గజ్జెలు కట్టుకుంటారు. నుదుటన మూడు నామాలు, పంచె, పైనా శాలువా కప్పుకుని కనిపిస్తారు.

వీధుల్లో తిరుగుతూ విష్ణు కీర్తనలు ఆలపిస్తుంటారు. చిడతలు, తంబురా, గజ్జెలను లయబద్ధంగా కదిలిస్తుంటారు. ఇంటి ఇల్లాలు లేదా.. పిల్లలు ఫల పుష్పాదులతో బియ్యాన్ని వేస్తారు. హరిదాసు వినంమ్రతో మోకాటి మీద కూర్చుని అక్షయ పాత్రలో వేహించు కుంటూ వారిని పుత్ర పౌత్రాభి వృద్ధిగా దీవించి మరో ఇంటికి సాగి పోతాడు.సంక్రాంతి పర్వ దినాలలో హరిదాసులతో పాటు, గంగి రెద్దుల వారు, బుడబుక్కలవారు, పగటి వేషధారులు, గారడీ వాళ్ళు, ఎందరెందరో జానపద కళాకారులతో, కన్నుల పండువుగా జరిగే పండుగ సంక్రాంతి.

### ఆంధ్రస్పెషల్స్

ఆంధ్రప్రదేశ్ లో ఈ పండగ స్పెషల్ ఏమంటే అరిసెలు... ఈ పండుగకు అరిసెలు వండని ఇల్లుండదు. దీనితోపాటు జంతికలు, కజ్జికాయలు, కొబ్బరి బూరెలు, సున్నుండలు... ఇలా చాలానే ఉంటాయి.
బంధుమిత్రులకు ఆహ్వానం ..మరీ ముఖ్యంగా కొత్త అల్లుళ్లను సాదరంగా ఆహ్వానించి మర్యాదలు చేసి కొత్తబట్టలు, పిండివంటలతో వేడుక నిర్వహిస్తారు.

### తెలంగాణ స్పెషల్స్

సకినాలు, అప్పాలు , మురుకులు, చేగోడీలు,సర్వపిండి, బిల్ల మురుకులు ఫేమస్ పిండి వంటలు..

### పెద్దల పండుగ

హిందువుల నమ్మకం ప్రకారం మకర సంక్రాంతి రోజున ఎవరైనా మరణిస్తే వారికి పునర్జన్మ ఉండదని నేరుగా స్వర్గానికి వెళతారని చెబుతారు. భీష్ముడు అంపశయ్య అంటే బాణాలపై పడుకొని ఇదేరోజున ప్రాణం వదిలాడని మహాభారతం చెబుతోంది. 12 ఏళ్లకు ఓసారి మకర సంక్రాంతి రోజున కుంభమేళా కూడా జరుగుతుంది.

సంక్రాంతి రోజు పెద్దలకు తర్పణం విడవటం తరతరాలుగా ఆచారంగా వస్తోంది. మోక్షాన్ని ప్రసాదించే ఉత్తరాయణ పుణ్యకాలంలో పెద్దలకు సద్గతులు కలగాలని కోరుకుంటూ తర్పణాలను విడుస్తారు. అందుకే సంక్రాంతి పెద్ద పండుగగా మాత్రమే కాదు పెద్దల పండుగ కూడా చెబుతారు - విశ్రీ


## మద్యం..మాంసం బంద్

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉత్తర్ ప్రదేశ్ లోని యోగి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున రాష్ట్రంలో మద్యం షాపులు మూసేయాలని ఆదేశాలు జారీ చేసింది. మాంసాన్ని కూడా అమ్మరాదని స్పష్టం చేసింది. అదే విధంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించింది. కాగా అయోధ్యలో అరంచెల భద్రత వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 600 సీసీ కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తోంది.


BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS
9440662699


## ఏపీలో ఫిబ్రవరి 15 నాటికి - కులగణన

**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో కుల గణన నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రిమండలి గత ఏడాది నవంబర్ 3న సమగ్ర కుల ఆధారిత జనాభా గణనకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు కులాల వారీగా సర్వే నిర్వహణకు షెడ్యూల్ ను ప్రకటిస్తూ ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.గిరిజాశంకర్ జనవరి 9వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.




మెరుగైన విధాన రూపకల్పనతో పాటు, పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి అంశాల వివరాలను ఈ కుల సర్వేలో పొందు పరుస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జన గణనలో భాగంగా ఈ-కేవైసీ నమోదు కోసం ఎన్యుమరేటర్లు ప్రజల ముఖ, కనుపాప, ఇతర వివరాలను సేకరించనున్నారు.

ఈ నెల 19 నుంచి 28 వరకు గ్రామాల్లో గ్రామ సచివాలయ ఉద్యోగులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయ ఉద్యోగులు నిర్దేశిత ఎన్యూమరేటర్ల సహాయంతో ఇంటింటి గణన చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఫిబ్రవరి 15 నాటికి గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో తుది కుల సర్వే నివేదికను సిద్ధం చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. సర్వేను సమగ్రంగా పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేయాలని, భాగస్వాములతో సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

రాష్ట్రంలో కుల సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన సవరించిన షెడ్యూల్, మార్గదర్శకాలను పాటించేలా సంబంధిత జిల్లా, మండల/ మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను కోరింది.

జనాభా గణన సమయంలో ఇళ్లలో అందుబాటులో లేనివారు, ఇంటింటి ప్రక్రియలో పాల్గొనలేని వారు 2024 జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో తమ కుల సమాచారాన్ని నమోదు చేసుకునే అవకాశం కల్పించారు.

కులగణన ద్వారా వెల్లడయ్యే గణంకాలు డేటా ఆధారిత పాలనను మెరుగుపరుస్తాయని మరియు రాష్ట్ర పేదరిక నిర్మూలన మరియు ఇతర పథకాలను లక్ష్యంగా అందించడంలో సహాయపడతాయని ప్రణాళికా విభాగం అధికారి ఒకరు తెలిపారు.

రాష్ట్రంలో కులాలు, ఉపకులాల సంఖ్యను అంచనా వేయడానికి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2023 నవంబర్ 15న కుల సర్వేపై పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది.

సచివాలయ సిబ్బంది, ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం గురువారంతో ముగిసింది. శుక్రవారం నాటికి గ్రామాలు, వార్డులకు సంబంధించిన సిబ్బంది, పర్యవేక్షకులు పూర్తిచేయాలని తెలిపింది. 2021 జనాభా లెక్కలతో పాటు కుల సర్వే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021 నవంబర్లో కేంద్రాన్ని కోరినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో ఎన్నికల ఏడాది కులగణన చేపట్టింది.

## భారత్ జోడో న్యాయ్ యాత్రకు రాహుల్ గాంధీ

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో న్యాయ్ యాత్ర రూట్ మ్యాప్, కరపత్రాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం విడుదల చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర కరపత్రాలు, రూట్ మ్యాప్, యాత్ర ఉద్దేశాలను ఇరువురు సీనియర్ నేతలు మీడియాకు వివరించారు.




### మణిపూర్ నుంచి..

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్ర ను ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అయితే, ఇంఫాల్ లోని ప్యాలెస్ గ్రౌండ్స్ నుంచి ఈ యాత్రను ప్రారంభించే కార్యక్రమానికి అనుమతి ఇవ్వడానికి మణిపూర్ ప్రభుత్వం నిరాకరించిందని మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కీషామ్ మెగాచంద్ర తెలిపారు. మణిపూర్ లో శాంతిభద్రతల పరిస్థితి సున్నితంగా ఉన్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ వివరించారు. అయితే మణిపూర్ దౌబల్ జిల్లా నుంచి యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.

జనవరి 14న ప్రారంభం కానున్న ఈ యాత్ర 6,713 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఈ యాత్ర ప్రధానంగా బస్సు ద్వారా కొనసాగుతుంది. మధ్య మధ్యలో రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా చేస్తారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించే ఈ యాత్ర 66 రోజుల్లో 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలు, 100 లోక్ సభ స్థానాలు, 337 అసెంబ్లీ సెగ్మెంట్లను కవర్ చేస్తుంది.

## మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత అయూబ్‌ఖాన్ పేరు పరిశీలన...

**రాజధాని వార్తలు,** పెడన: మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి స్థానిక వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత అయూబ్‌ఖాన్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయూబ్‌ఖాన్ వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిన తొలినాళ్ల నుంచి తన సేవలందించారు. దివంగత సీఎం వైఎస్ఆర్ అంటే అభిమానం.



వైస్సార్సీపీ పార్టీ పెట్టినప్పటినుండి వైఎస్ జగన్‌తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. వైస్సార్సీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు స్థానిక ప్రజలకు చేర్చటంలో ఆయూఖాన్ చేసిన కృషి తో ఆయనకు మంచి పేరు సంపాదించి పెట్టింది. దీంతో మచిలీపట్నం ప్రాంతంలో ఆయనకు ఎక్కువ జన ప్రాబల్యం ఉండటం ఆయనకు కలిసి వచ్చే మరో అంశం. మచిలీపట్నం చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఆయన ఒక నిరంతర శ్రామికుడు.

చాలా మంది వైఎస్సార్సీపీ నేతలకు సుపరిచితమైన వ్యక్తి. సమాజంలోని ప్రతి వర్గంతో సమస్యలను చర్చించి, పరిష్కార దిశగా అడుగులేస్తున్న వైస్సార్సీపీ విధేయ కార్యకర్తగా ఉన్నారు. తన చరిష్మాతో చాలా మంది ముస్లింలు ఇంకా ముస్లిమేతరులు అతనికి సపోర్ట్ గ ఉండటం ఆయనకు కలిసి వచ్చే అంశంగా స్థానికులు తెలుపుతున్నారు.

వైస్సార్సీపీ నుండి ముస్లిం అభ్యర్థి గా మచిలీపట్టణం పార్లమెంట్ స్తానం అయూబ్ ఖాన్ కు ఇస్తే ఆయనే తోలి ముస్లిం పార్లమెంట్ అబ్యర్థి గా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాల లబ్ధి...

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రతి పేదవానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతోనే వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టామని కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీపాద యశోనాయక్ పేర్కొన్నారు.

బుధవారం జిల్లా పంచాయతీ అధికారి, కార్యక్రమం నోడల్ అధికారి నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోడూరు టిటిడి కళ్యాణ మండపం ప్రాంగణంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు.

తొలుత కేంద్ర మంత్రివర్యులు ఆ ప్రాంగణంలో డ్రోన్ ద్వారా పంట పొలాలకు మందులు వెదజల్లే ప్రక్రియను పరిశీలించారు. తదుపరి అక్కడే ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ, తపాలా, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమ, ఆధార్ కార్డు, ఉజ్వల యోజన, నెహ్రూ యువజన మై భారత వాలంటీర్ నమోదు ప్రదర్శనశాలలు సందర్శించారు.

తదుపరి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాలు కూరగాయల ప్రదర్శన చక్రాన్ని మంత్రి పరిశీలించారు.

అనంతరం విద్యార్తినులు వందేమాతరం గీతాలాపన చేయగా మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తదనంతరం విద్యార్థినులు స్వాగత నృత్యం ప్రదర్శించారు.
నేలతల్లిని ఎలా సంరక్షించుకోవాలో సందేశమిచ్చే చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రాంగణమంతా ప్రజలతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతి పేద ప్రజల అభ్యున్నతి ద్వారానే సాధ్యపడుతుందన్నారు.
ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు
సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేద ప్రజలు అందరికీ తెలియజేసి ఎవరికైనా అందకుంటే వాటి లబ్ధి చేకూర్చడానికి భారత్ సంకల్ప యాత్రను ప్రభుత్వం చేపట్టిందన్నారు.
దేశంలో 80 కోట్ల మంది భారతీయులకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత బియ్యం అందించి ఆహార భద్రత హామీ కల్పించిందన్నారు.

అలాగే పేదవారు నివసించడానికి పి ఎం ఏ వై కింద 3 కోట్ల కుటుంబాలకు ఇల్లు నిర్మించి ఇచ్చామన్నారు.

జల జీవన్ మిషన్ కింద 12 కోట్ల కుటుంబాలకు స్వచ్ఛమైన నీరును అందించామని రాబోయే రోజుల్లో నూరు శాతం గ్రామాలకు నీరు అందిస్తామన్నారు.

జన్ధన్ యోజన కింద 50 కోట్ల మందికి సున్న నిల్వతో బ్యాంకు ఖాతాలను తెరిపించడం జరిగిందన్నారు. త్వరలో నూరు శాతానికి చేరబోతుందన్నారు.

పిఎం కిసాన్ సన్మాన్ ద్వారా 12 కోట్ల మంది రైతులకు సంవత్సరానికి 6 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తున్నామన్నారు.

ఆర్థికంగా పేదలైన వారికి ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ను కల్పించామన్నారు.

పీఎం స్వానిధి పథకం కింద 54 లక్షల మంది మధ్యతరగతి చిన్న తరహా వీధి వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించామన్నారు.

విశ్వకర్మ పథకం కింద 3 లక్షల వరకు వివిధ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా హామీ రహిత రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు.
దీంతోపాటు భృతి సహిత నైపుణ్య శిక్షణ కోసం 15 వేల రూపాయల విలువైన పరికరాలు కూడా అందిస్తున్నామన్నారు

ఫసల్ బీమా యోజన కింద 0.25 శాతం కట్టించుకుని మిగతా సొమ్ము కేంద్ర ప్రభుత్వం భరించి కనీస మద్దతు ధర ఒకటిన్నర రెట్లు కల్పిస్తోందన్నారు.

తక్కువ వడ్డీకే కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు రుణాల అవకాశం కల్పిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా పీఎం ఉజ్వల పథకం కింద 10 కోట్ల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశామన్నారు.
మహిళలను గౌరవించి రక్షణ కల్పించడానికి 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చామన్నారు

పీఎం మాతృ వందనా పథకం కింద 3 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10 వ స్థానంలో ఉన్న మన దేశాన్ని 5వ స్థానానికి తీసుకొచ్చామని రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి అగ్రగామి దేశంగా నిలవడానికి అందరూ ముందుకు రావాలన్నారు.

నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక మన శక్తి సామర్థ్యాలను గుర్తించి ప్రపంచంలో ఎవరైనా మన దేశాన్ని సంప్రదిస్తున్నారన్నారు.

గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎక్కడ అవినీతి జరగలేదన్నారు.

. సంకల్ప యాత్ర జిల్లా ప్రభారి(ఇంచార్జ్) కేంద్ర ఐఏఎస్ అధికారి ఎం రామచంద్రుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం మేరకు 2047 సంవత్సరం నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు కావడానికి అందరూ సంకల్పంతో ముందడుగు వేయాలన్నారు

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నదే సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.

అంతేకాకుండా గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంకా ఎవరికైనా పొందకుంటే వారికి లబ్ధి చేకూరేలా చేయాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు

ఇందుకోసం ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు అవి వారు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు.

మచిలీపట్నం ఆర్డిఓ ఎం. వాణీ స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ 17 ప్రతిష్టాత్మక పథకాల కింద లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా పీఎంజేఏవై ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, పీఎం ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. జల జీవన్ మిషన్లో నూరు శాతం ఫలితాలు సాధించి ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసిన సౌత్ చిరువోలు సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యేశ్వర రావు,, జాతీయ జల క్రీడల్లో ,అథ్లెటిక్స్ లో ప్రతిభ చూపిన ఎన్ గాయత్రి ఎన్ భాను, రోహిత్ లను మంత్రి ఘనంగా సత్కరించారు.

పి ఎం ఎం.వి వై,, పి ఎం పోషణ అభియాన్, పిఎం కిసాన్ సమ్మాన్, పిఎంఏవై, పీఎం వుజ్వల పథకాల కింద లబ్ధి పొందిన ఏ. రమాదేవి, అద్దంకి రమ్య, మెండే అర్జునరావు, జేటి చిన వెంకటేశ్వరరావు, బొర్ర రాధిక తమకు ఆ పథకాలు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వివరించారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రూపొందించిన 2024 క్యాలెండర్ను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకట రావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. సతీష్, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి సత్యనారాయణ, సర్పంచ్ వెన్నా షైనీ, పలువురు ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీముల్లా కవిత్వం

### దీపం రెక్క



ఓరిమి, ఓటమి
ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు
కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు
అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?

అందరిముందూ, అన్నిసార్లూ
అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో
బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే
ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా
ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి
నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి
మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ
లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది
వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా!

భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు
శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు
పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం
అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు
ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు
మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో!
ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం
ఇక పద..!

2bhk Apartments, attractive price in Mangalagiri area Call 9440662699

BUY / SELL

CAPITAL AMARAVATI PLOTS

9440662699

# ఎమ్మెల్సీలు సదస్సు...



- జనవరి 31న పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు
- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు
- శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు.

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా): శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిధి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాధ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.






# పండుగ భోగి..పాలకుడేమో...



**- పండుగ భోగి..పాలకుడేమో మానసిక రోగి**

**- రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో వేశాం**

**- జగన్ విధ్వంస పాలన మొదలు పెట్టిన అమరావతి నుంచే..త్వరలో సంక్షేమ పాలన**

**- రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు...అమరావతే రాజధాని :- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**

**-టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం :- జనసే అధినేత పవన్ కళ్యాణ్**

**- 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్**

**- వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసిన ఇరువురు నేతలు**

అమరావతి :- 'పండుగ భోగి..పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందడంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ ఆవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...'

**అడుగడుగునా రాజధాని రైతులకు అవమానం**

సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే..అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకుంటాం. మీరు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు..అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూములిచ్చిన రైతులు పడ్డారు..అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు.

**వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభం**

భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమారావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారంభమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతున్నాయి. రాజకీయ హింస, అక్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూడా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టారు..ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి..రేపు సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశుసంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం.

**పేదవాడు పండుగ చేసుకోలేని పరిస్థితి**

పండుగ కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభుత్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది..పండుగ జరుపుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటున్నాడు .టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి...వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది..ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం.

**ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది**

కూల్చడం తప్ప..నిర్మిచడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు..పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే...106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకోలేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచివాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపోతున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు. 3 రాజధానుల పేరుతో విశాఖ పోతున్నామంటున్నారు. రాజధాని రైతుల గెలుపు 5 కోట్ల ఆంధ్రులు, తెలుగుజాతి గెలుపు. తెలుగుజాతి కోసం మీరు త్యాగం చేశారు...మీ త్యాగం వృధా కాదని ఆకాంక్షిస్తున్నా. 3 రాజధానులు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఎన్నికల ముందు అమరావతి రాజధానిగా ఉంటుంది..ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నా అన్నాడు. కానీ అధికారంలోకి రాగానే 3 ముక్కలాట ఆడుతున్నారు.

**ఆర్థిక రాజధానిగా విశాఖ..కర్నూలులో హైకోర్ట్ బెంచ్**

విశాఖను ఆర్థిక రాజధానిగా చేసే బాధ్యత తీసుకుంటాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి పూర్వవైభవం తీసుకొస్తాం. జగన్ కు ఓటేశాక అందరి నెత్తిన చేయిపెట్టి భస్మం చేస్తున్నాడు. ఇంకా బతికే ఉన్నాం..సంతోషించాలి. మళ్లీ ఒక్కటే అవకాశం ఉంది..87 రోజులు ప్రతి ఒక్కరూ ఆలోచించి కులం, మతం, ప్రాంతానికి అతీతంగా ఒకే దారికి రావాలి. వైసీపీ విముక్త రాష్ట్రంగా అంతా పని చేయాలి. పోలీసులు కూడా అరాచకాలు చేశారు..రైతులకు జిందాబాద్ కూడా పోలీసులు త్వరలో కొడతారు. ఇదే ప్రజాస్వామ్య విశిష్టత. పోలీస్ వ్యవస్థ మారాలి. దుర్మార్గుడి చేతిలో బలైపోయారు. అప్రతిష్టపాలు అయ్యారు. సంక్రాంతి సంకల్పం చేయాల్సింది మొదట పోలీసులే. మీరు మారకుంటే ప్రజలు, ప్రజాస్వామ్యమే మిమ్మల్ని మారుస్తారు. రాజధాని కోసం ఆడబిడ్డలు ఆందోళన చేస్తుంటే డ్రోన్ లు బాత్రూంల పైకి పంపారు. ఈ సమావేశానికి స్థలం ఇచ్చిన యజమాన్యాన్ని కూడా బెదిరించారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసి సీఐడీ చేసి కొట్టి జైలుక పంపారు. ఒక ఎంపీని సొంతూరు రాకుండా ఐదేళ్లుగా ఢిల్లీలోనే ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో సొంతూరు వెళ్లాల్సి వచ్చింది. ప్రభుత్వ తప్పిదాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యశస్వి అనే యువకున్ని విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అమెరికా పోకుండా అడ్డుకుని పాస్ పోర్టు లాక్కున్నారు.

**రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్**

అమరావతి ఒక వర్గం, కులం, మతానిది కాదు..అన్ని వర్గాలకోసం అమారావతి ఉంది. ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే విధంగా తెలంగాణ ఉందంటే దానికి 25 ఏళ్ల క్రితం వేసిన పునాది. మా ఆలోచన ఒకటే..తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలి. 2047 నాటికి తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలన్నదే మా ఆశయం. ఈ పండుగ 3 రోజులు సంకల్పం చేయండి. ఈ మానసిక రోగిని వదిలించుకోవడం మన బాధ్యత. సాధారణ మానవులు అయితే ఎవరూ ఇలాంటి పాలన చేయరు..మానసిక రోగులు మాత్రమే చేస్తారు. పోలీసులు యాక్షన్ తీసుకోవాల్సింది..మానసిక రోగిపైనే..పేదలపై కాదు. రాబోయే రోజుల్లో ఇక్కడే సంక్రాంతి జరుపుకుంటాం. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నాడు." అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... నాలుగేళ్లుగా రాష్ట్రానికి పీడపట్టింది...ఆ పీడ వదిలే సమయం వచ్చింది. రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో కాల్చివేశాం. మీ కష్టాలు నాకు తెలుసు..మీపై జరిగిన దాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన, లాఠీలతో కొట్టిన ఘటనలు నన్ను కలిచివేశాయి. మీ ఆవేదన చూడలేకనే టీడీపీ-జనసేనను కలిశాయి. ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నాం..ఏ ఉద్దేశ్యంతో మీరు రాజధానికి భూములిచ్చారో దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. బంగారం లాటి రాజధాని నిర్మించుకుందాం. ప్రతి సారి జై అమరావతి అన్నప్పుడల్లా జై ఆంధ్ర నినాదాన్ని కూడా లేవనెత్తాలి. జై అమరావతి అన్న ప్రతిసారి అది అమరావతి సమస్యగా అనుకుంటున్నారు..కానీ ఇది 5 కోట్ల మంది సమస్య. మీకొచ్చిన కష్టం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వాసులకు రావొచ్చు..కడపలోని పులివెందుల వాసులకూ రావొచ్చు. యువజన శ్రామిక రైతు అని పార్టీలో పేరు పెట్టుకున్నారు తప్ప..రైతులకు ఏమీ చేయలేదు.

**టీడీపీ-జనసేన ప్రభుత్వంతో బంగారు భవిష్యత్తు**

రాజధాని రైతులకు మొదట ద్రోహం చేశారు, భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేశారు. ఐదేళ్లుగా డీఎస్సీ లేదు..కానిస్టేబుల్ నోటిఫికేషన్ లేదు. ఉపాధి అవకాశాలు లేవు. మీకు కౌలు రాకుంటే మేము పోరాడాం. మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రానికి చీకటి భవిష్యత్తు వస్తుందనే టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. రెండు పార్టీలు కలవకూడదు అని ప్రయత్నం చేశారు.

సుస్థిర ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తు ఇస్తాం. జనసేన రైతులకు అండగా ఉంటుంది..కౌలు రైతులకు స్వయంగా లక్ష దాకా అందించాం. యువత, మహిళలు, రైతులు, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నా. తెలంగాణ ప్రజలకు కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నా. వచ్చే యేడాది టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ఇక్కడే సంక్రాంతి సంబరాలు చేసుకుందాం." అని పవన్ కళ్యాణ్ అన్నారు.

rajadhanivartalu.com













# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699





## మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan